రాష్ట్రంలో పెరిగిన పచ్చదనం

కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- మహబూబ్‌నగర్‌లోని కేసీఆర్ ఎకో పార్కును ప్లాస్టిక్ ఫ్రీగా తీర్చిదిద్దుతా: రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 2: సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో పచ్చదనం భారీగా పెరిగిందని పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. హరితహారం కార్యక్రమంతో అటవీ విస్తీర్ణం కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ సమీపంలోని అప్పనపల్లిలో కేసీఆర్ ఎకో అర్బన్ పార్కులో రూ.2.70 కోట్లతో నిర్మించే బర్డ్స్ ఎన్‌క్లోజర్‌కు ఎంపీ సంతోష్‌తో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. 26 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద జంగల్ సఫారీని, డిస్క వరీ చానల్ తరహా రెండు సఫారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. సఫారీ వాహనంలో వాచ్‌టవర్ వరకు వెళ్లి టవర్‌పైకి చేరుకొని అటవీ అందాలను తిలకించారు. అనంతరం మహబూబ్‌నగర్‌లోని అయ్యప్ప కొండ వద్ద జంజారా సేవాలాల్ మహరాజ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత పాలమూరులో మినీట్యాంక్‌బండ్‌పై నిర్మించిన ఎయిర్ సస్పెన్షన్ బ్రిడ్జిని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ సంతోష్ ప్రారంభించారు. డ్రోన్, లేజర్‌షోను షురూ చేసి ప్రజలతో కలిసి వీక్షించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడుతున్న ప్రకృతి ప్రేమికుడు ఎంపీ సంతోష్ ప్రశంసించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎంతో అద్భుతంగా అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఎంపీ సంతోశ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఎకో పార్కును ప్లాస్టిక్ ఫ్రీ పార్కుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఔత్సాహిక ప్రకృతి ప్రేమికులకు అందుబాటులోకి వచ్చిన మరో డెస్టినేషన్ కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు అని పేర్కొన్నారు. 26 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద జంగల్ సఫారీని నగరవాసులు వారాంతాల్లో ఆస్వాదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ, అటవీశాఖాధికారులు, నాయకులు ఉన్నారు.

అర్బన్ పార్కులో మొక్క నాటి నీళ్లుపోస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ సంతోష్

ఆర్బిట్రేషన్‌పై కోర్సుకు మస్తు డిమాండ్!

- కొత్త కోర్సును ప్రారంభించిన ఈఎస్ఐసీ

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : కార్పొరేట్ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం, చర్చల ద్వారా రాజీ, సయోధ్య కుదర్చడం ఆర్బిట్రేషన్ రంగం ప్రత్యేకత. ఈ రంగానికి ఉన్న డిమాండ్‌ను అంచనావేసిన తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్‌ను నెలకొల్పింది. ఈ రంగంలో నిపుణులను తయారుచేసేందుకు హైదరాబాద్‌లోని జేఎన్టీయూ, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్ఐసీ)లు సంయుక్తంగా ముందుకొచ్చాయి.. ప్రతిష్ఠాత్మకమైన ఈ రెండు విద్యాసంస్థలు ఆర్బిట్రేషన్‌పై కొత్త కోర్సును ప్రవేశపెట్టాయి. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ ఇన్ ఆర్బిట్రేషన్ ప్రోగ్రాంను ఈఎస్ఐసీ ఈ విద్యా సంవత్సరమే ప్రారంభించింది. ఈ కోర్సు ప్రవేశాల నోటిఫికేషన్‌ను ఒకట్రెండు రోజుల్లో జారీకానున్నది.

అపార అవకాశాలు

ఆర్బిట్రేషన్ రంగంలో అపార అవకాశాలున్నాయి. డిమాండ్ ఉన్న కోర్సు. కంపెనీలు లీగల్ కన్సల్టెంట్ల తరహాలో ఆర్బిట్రేటర్లను నియమించుకొనే రోజులు వస్తాయి. ప్రస్తుతానికి 60 సీట్లతో ఈ కోర్సును నిర్వహిస్తున్నాం. ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహిస్తాం. ప్రతిభ కనబరిచిన వారికి సీట్లు కేటాయిస్తాం.

– డాక్టర్ రామేశ్వర్‌రావు, ఈఎస్ఐసీ, డైరెక్టర్

రెండు సెమిస్టర్లు

ఈ కోర్సులో రెండు సెమిస్టర్లుంటాయి. వర్కింగ్ ప్రొఫెషనల్స్, ప్రెషర్స్ ఆసక్తి ఉన్న వారెవరైనా ఈ కోర్సులో చేరవచ్చు. హైదరాబాద్‌లోని ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్‌లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తారు.

6 నుంచే సీఎం బ్రేక్‌ఫాస్ట్

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను ఈ నెల 6వ తేదీనే శ్రీకారం చుట్టే అవకాశాలున్నాయి. షెడ్యూల్‌కంటే ముందే ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నది. విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వరం నియోజకవర్గంలోని జడ్పీ హెచ్ఎస్ రావిర్యాల నుంచి ప్రారంభించేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. వాస్తవానికి దసరా రోజే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాల్సి ఉంది. కానీ విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించడం, పండుగల కారణంగా కాస్త ముందుగానే ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఎర్రబెల్లి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులను ఆదేశించారు.

రేపట్నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

- ఇప్పటికే జిల్లా కేంద్రాలకు చేరవేత
- 250 డిజైన్లలో 1.02 కోట్ల చీరలు
- రూ.354 కోట్లతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీ

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): బతుకమ్మ చీరలను బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే 80% చీరలు పంపిణీ కేంద్రాలకు చేరాయి. ఈ ఏడాది రూ.354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను సిద్ధంచేశారు. జరీ తోపాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారుచేయించారు. 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడ బిడ్డలకు అందించారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారు. బతుకమ్మ పండుగ సమీపిస్తుండటంతో రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు ఈ నెల 4 నుంచి చీరలను పంపిణీ చేసేందుకు టెస్కో, తెలంగాణ హ్యాండ్లూమ్స్‌శాఖ సన్నాహాలు చేస్తున్నది. ఏటా సుమారు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తుండగా, ఈ ఏడాది కూడా 1.02 కోట్ల చీరలను తయారుచేయించారు. చౌకధర దుకాణాల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

జరీతోపాటు 250 డిజైన్లలో చీరలు

గతంలో కన్నా మరిన్ని ఎక్కువ డిజైన్లు, రంగులు, వెరైటీల్లో చీరలను టెక్స్‌టైల్ శాఖ తయారుచేయింది. జరీతోపాటు వివిధ రకాల కలర్ కాంబినేషన్‌తో 250డిజైన్లలో చీరలను తయారు చేయించినట్టు అధికారులు తెలిపారు. వివిధ రకాల ఆకర్షణీయ రంగులు, ఢ్రెడ్ బోర్డర్ (దారపు పోగుల అంచులు)తో 100 శాతం పాలిస్టర్ ఫిలిమెంట్ నూలు చీరలను తమ శాఖ తయారు చేసిందని పేర్కొన్నారు. ఆరు మీటర్ల (5.50+1.00) పొడవుగల సాధారణ చీరలకు అదనంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వయోవృద్ధ మహిళలు ధరించే 9.00 మీటర్ల పొడవుగల చీరలు కూడా తయారు చేయించామన్నారు.

62 చోట్ల ఎన్ఐఏ సోదాలు

- ప్రజా సంఘాల నేతల ఇండ్లలో ఏకకాలంలో అధికారుల తనిఖీలు
- ఆంధ్రప్రదేశ్‌లో పీకేఎస్ నేత అరెస్టు
- ఆయుధాలు, పత్రాలు, నగదు, డిజిటల్ పరికరాల స్వాధీనం

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారులు సోమవారం ఏపీ, తెలంగాణలో 62 చోట్ల సోదాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ఏకకాలంలో తనిఖీలను ప్రారంభించారు. 2020 నవంబర్ 23న ఏపీలో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టలో పట్టుబడిన మావోయిస్టు సానుభూతిపరుడు పాంగి నాగన్న సమాచారం ఆధారంగా తనిఖీలు నిర్వహించినట్టు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఈ సోదాల్లో ఏపీలోని సత్యసాయి జిల్లాకు చెందిన ప్రగతిశీల కార్మిక సమాఖ్య (పీకేఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్ర నరసింహులును అరెస్టు చేసినట్టు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఒక పిస్టల్, 14 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లాలో నిర్వహించిన సోదాల్లో రూ.13 లక్షల నగదు, ఇతర ప్రాంతాల్లో మావోయిస్టు సాహిత్యం, పలు కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. ఏపీలో 53 ప్రాంతాల్లో కూడా సోదా లు నిర్వహించినట్టు తెలిపారు. తెలంగాణలో జిల్లాల్లోని 9 చోట్ల సోదాలు జరిగాయని చెప్పారు. ప్రజాసంఘాల నేతలంతా నిషేధిత మావోయిస్టు పార్టీకి పలు రకాలుగా మద్దతు ఇస్తున్నట్టు తమ సోదాల్లో వెల్లడైందని తెలిపారు. ఎన్ఐఏ అధికారుల సోదాలను ప్రజాసంఘాల నేతలు వేర్వేరుగా ఖండించారు.

అటవీ ఆక్రమణ కేసులు ఎత్తివేత

- జిల్లాల వివరాలు ఇవ్వాలని డీఎఫ్ఓలకు పీసీసీఎఫ్ ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): పోడు పట్టాలు అందుకున్న గిరిజనులపై ఉన్న ఆక్రమణ కేసుల ఎత్తివేత ప్రక్రియను అటవీశాఖ చేపడుతున్నది. జిల్లాల వారీగా ఇప్పటి వరకు తొలగించిన కేసుల వివరాలను తక్షణమే అందించాలని డీఎఫ్ఓలకు పీసీసీఎఫ్, అటవీ దళాల అధిపతి డోబ్రియాల్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులపై 1,917 కేసులు నమోదు అయ్యాయి. న్యాయస్థానం సూచనల మేరకు వచ్చే 20 రోజుల్లో కేసులను తొలగించనున్నారు. అత్యధికంగా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో కేసులు ఉన్నట్టు అధికారులు తెలిపారు.

జేఎన్టీయూ ఎంటెక్ ఫీజుల తగ్గింపు

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : ఎంటెక్ కోర్సు ఫీజును గణనీయంగా తగ్గిస్తూ జేఎన్టీయూహెచ్ కీలక నిర్ణయం తీసుకొన్నది. ప్రస్తుతానికి ఎంటెక్ కోర్సు ఫీజు రూ.లక్ష కాగా, గేట్‌లో క్వాలిపై అయిన వారికి రూ.60 వేలు, గేట్‌లో క్వాలిపై కాని ఫీజును రూ.70 వేలుగా ఖరారు చేసింది. తగ్గించిన ఫీజులు ఈ విద్యాసంవత్సరం నుంచే అమల్లో ఉంటాయని జేఎన్టీయూ అధికారులు తెలిపారు. ఈ సీట్లను పీజీఈసెట్ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేస్తున్నారు.

మలబార్, మైసూర్‌లో దేవాంగ పిల్లి

- అరుదైన వన్యప్రాణిని గుర్తించిన సీసీఎంబీ పరిశోధకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): స్లెండర్ లోరిస్ (దేవాంగ పిల్లి) జాతి వన్యప్రాణులను సీసీఎంబీ పరిశోధకులు మలబార్, మైసూర్ అటవీ ప్రాంతాల్లో కనుగొన్నారు. అంతరించిపోతున్న వన్యప్రాణుల జాతుల్లో ఉన్న ఈ దేవాంగ పిల్లి జన్యుక్రమాన్ని నమోదు చేశారు. పశ్చిమ కనుమల్లో వివిధ జంతు జాతులు, వృక్ష జాతులపై పరిశోధన చేస్తున్న సీసీఎంబీ పరిశోధకులు తాజాగా ఈ దేవాంగ పిల్లిని కనుగొన్నారు. శ్రీలంకలో అరుదుగా కనిపించే ఈ పిల్లులు కాలక్రమంలో ఇండియాకు విస్తరించాయి. ఇప్పటివరకు సేకరించిన జన్యు సమాచారం ప్రకారం రెండు విభిన్న జాతులు ఉన్నాయని వీటి ఉనికి మిలియన్ ఏండ్ల కింద నుంచే ఉన్నదని తేల్చారు.

పలకతో కొట్టిన టీచర్.. చిన్నారి మృతి

హేమంత్ (ఫైల్)

రామంతాపూర్, అక్టోబర్ 2: హోంవర్క్ చేయలేదని టీచర్ పలుకతో తలపై కొట్టడంతో యూకేజీ చిన్నారి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ ఘటన ఉప్పల్ ఠాణా పరిధిలో జరిగింది. హైదరాబాద్‌లోని రామంతాపూర్ వివేక్‌నగర్‌లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో హేమంత్ (5) యూకేజీ చదువుతున్నాడు. ఎప్పటిలాగే స్కూలుకు వెళ్లిన హేమంత్‌ను హోంవర్క్ చేయలేదని టీచర్ తలపై పలకతో కొట్టింది. దీంతో ఒక్కసారిగా అతడు స్పృహ తప్పి పడిపోయాడు. అతనిని వెంటనే దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం బాలుడు మృతి చెందాడు. టీచర్ కొట్టడంతోనే చనిపోయాడని బాలుడు మృతదేహంతో తల్లిదండ్రులు, బంధువులు, కాలనీవాసులు పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. అనంతరం విద్యార్థి మృతదేహాన్ని వనపర్తికి తరలించారు.

ఫైన్ కాలేజీకి.. శిక్ష విద్యార్థికి!

- కోటి జరిమానా విధిస్తామన్న ఎన్ఎంసీ.. నిపుణుల ఆందోళన

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): నేషనల్ మెడికల్ కమిషన్ తాజా నిర్ణయంపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు రూ.కోటి జరిమానా విధిస్తామని ఎన్ఎంసీ ఇటీవల 'మెయింటెనెన్స్ ఆఫ్ స్టాండర్డ్స్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్-2023'లో పేర్కొన్నది. సదుపాయాల్లో లోపాలు ఉన్నా, బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించి ఏవైనా అవకతవకలకు పాల్పడినా, ఇతర నిబంధనలను పాటించకున్నా కాలేజీకి రూ.కోటి వరకు జరిమానా విధిస్తామని ఎన్ఎంసీ ఆదేశాలు జారీ చేసింది. తప్పుడు పత్రాలు సమర్పిస్తే ఆయా విభాగాల అధిపతులు, డాక్టర్లకు రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తామని పేర్కొన్నది. అంతేకాదు.. మెడికల్ కాలేజీ నుంచి ఏదేని దరఖాస్తు విషయంలో ఎన్ఎంసీ లేదా బోర్డుపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నిస్తే 'అన్యువల్ డిస్‌క్లోజర్ రిపోర్ట్' (ఏడీఆర్), ఇతర పత్రాలను తెప్పించుకొని పరిశీలిస్తామని హెచ్చరించింది. ఈ నిబంధనలు అంతిమంగా విద్యార్థులపైనే భారం మోపుతాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రైవేట్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్, ఎన్నారై కోటాల్లో ఎంబీబీఎస్ చదవాలంటే ఏటా సుమారు 60 లక్షల వరకు ఖర్చుపుతున్నదని చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేట్ కాలేజీపై జరిమానా విధిస్తే.. ముందుగా వారు తమ జేబులోనుంచే కడుతారని చెప్తున్నారు. తర్వాత విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవడానికి ఫీజులు పెంచుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం కొత్తకొత్త పేర్లతో ఫీజులు వసూలు చేసే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తున్నారు.

PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY
Administrative Office: Rajendranagar: Hyderabad-500030
INVITES APPLICATION FOR THE POST OF REGISTRAR
Advt. No. 02/OP/A2/2023 Dated: 02-10-2023
The University has decided to fill up the post of Registrar. For details visit PJTSAU Website: www.pjtsau.edu.in The Last Date of Receipt of Application is 6th November, 2023.
Sd/- M. VENKATA RAMANA
Registrar
DIPR RO.No. 7444-PP/CL/ADVT/1/2023-24, Dt: 30-09-2023

అక్టోబర్ 6న బ్రహ్మాండమైన విడుదల
క్రియేషన్స్ చిత్రం
నేటి తరం తెలుగు ఆడపిల్ల చైతన్య రూపం
Girls Save Girls
నేనే సరోజ
ఉరఫ్ కరం భయ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-నిర్మాత: డా॥ సదానంద్ శారద సహ నిర్మాత: పాకాల శారద దర్శకత్వం: శ్రీమాన్ గుమ్మడవెల్లి
సంగీతం: రమేష్ ముక్కెర కెమెరా: కర్ల ఎడిటర్: కంఠాల శ్రీనివాస్ పాటలు: సుద్దాల అశోక్‌తేజ, డా॥ సదానంద్ శారద
గానం: మధుప్రియ, మాళవిక, గీతా మాధురి, డా॥ సత్య పవన్, లోకేశ్వర్ ప్రత్యేక కీ-బోర్డులు: బందిల సుధాకర్ రావు
సత్యగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి | INOX సత్వనెక్లిప్ మాల్ - కవాడిగూడ | ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ | Asian Cinema Planet పీవీఆర్‌ప్లానెట్ - కొంపల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | CCPL - మల్కాజ్‌గిరి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | GPR జీపీఆర్ - కూకట్‌పల్లి | MUTHYALA విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | TIVOLI తివోలి - సికింద్రాబాద్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | PLATINUM ఐశ్వర్యరాధిక - కాప్రా | PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
శ్రీనివాస - కడ్తాల్, వెంకటరమణ - తల్లాడ, వెంకటేశ్వర - తూప్రాన్, శివం - సారపాక, శ్రీనివాస - నర్సాపూర్, రాయచూర్, కర్నాటక USA - మీ అభిమాన థియేటర్లలో
PRK FILMS- 9154578901

COMMAN MAN'S BLOCKBUSTER SIGNATURE నేడే చూడండి
DWARAKA CREATIONS
FROM THE MAKERS OF అఖండ
MIRYALA SATHYANARAYANA REDDY PRESENTS
A SRIKANTH ADDALA FILM
పెదకాపు-1
A COMMON MAN'S SIGNATURE
MIRYALA RAVINDER REDDY
#PK1
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.00,8.05PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.10,7.35,10.35PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.30,7.20,10.30PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.05,1.15,4.25,7.35,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,4.20,7.30,10.30
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 12.50,7.25,10.35PM
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 1.15,8.00,10.30PM
PVR ప్రెస్టేజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.35,11.05PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.00,4.10,10.50PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 12.55,7.55,10.50PM
PVR ఎస్2 - మల్లాపూర్ 10.10,4.35,10.05PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.20,4.45,10.30PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,1.05,7.25PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.50,7.55PM
Cinépolis సుధ - శాలిబండ 10.20,4.45,11.10PM
Cinépolis మంజీర - కూకట్‌పల్లి 10.30,1.35,7.45PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,1.00,7.40,10.50
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.20,4.30,7.40,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 12.30,4.00,6.50PM
INOX సత్వనెక్లిప్ మాల్ - కవాడిగూడ 10.10,1.20,4.30,7.40,10.50
INOX అశోక ఎ/సి - వై. జంక్షన్ 10.00,12.45,7.20PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.50,7.30PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,4.50,10.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.00,4.50,10.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30,10.50PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.10,7.50PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,10.00
PLATINUM అమీర్‌పేట్ 1.30,6.00PM
అమీర్‌పేట్ 9.30,3.45,10.05
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.35,1.30,10.40PM
ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.25,1.20,7.40PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.30,7.15,10.45PM
GPR జీపీఆర్ - కూకట్‌పల్లి 10.30,1.20,4.45,7.30
ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.30,7.30
ASIAN పీవీఆర్‌ప్లానెట్ - కొంపల్లి 10.30,1.35,7.25PM
MUTHYALA విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.45AM
TIVOLI తివోలి - సికింద్రాబాద్ 10.50,1.50,7.50PM
ASIAN SHAH RAMESH షా - చింతల్ 11.30,6.30
PRASADS ప్రసాద్ - ఎన్టీఆర్‌గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,11.30
AMB ఎఎంబి- గచ్చిబౌలి 9.45,4.20,7.10,10.10
PLATINUM గచ్చిబౌలి 1.00,7.15PM
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
ఇంద్ర వెంకటరమణ/పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 2.45,6.00
ఏషియన్ స్పుష్ణ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
పంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.15,6.15PM
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.16PM
ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.20,9.45
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
పీవీఆర్‌యస్2 - వరంగల్
వినోద 70 ఎ/సి - ఖమ్మం
ముక్తా ఎ2 శ్రీనివాస - కరీంనగర్
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
ఏషియన్ ఉషాప్రసాద్ - నిజామాబాద్
పీవీఆర్‌వేణు - నిజామాబాద్
SVC దేవి ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్
లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ
ఏషియన్ సాయిదత్త - మెదక్
స్వర్ణకళామందిర్ - జనగాం
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
బాలాజీ 70 ఎ/సి - ములుగు
బాలాజీ 70 ఎ/సి - సత్తుపల్లి
లలిత 70 ఎ/సి - ఇల్లందు
శాంతి 70 ఎ/సి - పాల్వంచ
న్యూ అశోక - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
హరిహర ఎ/సి - జమ్మికుంట
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్
శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి
SVC పీవీమా ఎ/సి - గద్వాల
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని 70 ఎ/సి - కొత్తకోట
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
భువనేశ్వర ఎ/సి - ఐజా
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
జిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల కాంప్లెక్స్ - సూర్యాపేట్
ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ
భద్రాద్రి ఎ/సి - భువనగిరి
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
ఏషియన్ ప్రియా - కామారెడ్డి
పీవీఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
నటరాజ్ 70 ఎ/సి - సంగారెడ్డి
ఏషియన్ శ్రీనివాస - సిద్దిపేట్
ఏషియన్ మోహన్ - జహీరాబాద్
యాదగిరి 70 ఎ/సి - గజ్వేల్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
SVC జెమిని ఎ/సి - మంచిర్యాల
తిరుమల - సిసిసినర్సాపూర్
వెంకటరమణ - కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
లక్ష్మీ 70 ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
మిరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో
RELEASE BY MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 4వ వారం
UV creations
శ్రీకారం
PRODUCED BY VAMSI - PRAMOD
WRITTEN & DIRECTED BY MAHESH BABU P
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 4.40PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 4.40PM
PVR హైటెక్